ప్రజల ముంగిట్లో సేవలు

- సచివాలయం ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్లు ప్రారంభం
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



ఆదివాసీలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ రెడ్డెప్ప, డీఎఫ్‌ఓ చైతన్యకుమార్‌రెడ్డి

పుంగనూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థతో ప్రజల ముంగిటకే అన్ని సేవలు అందుతున్నాయని రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం చిత్తూరు ఎంపీ రెడ్డెప్పతో కలిసి మేలుం దొడ్డిలో సచివాలయం, ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్లను మంత్రి ప్రారంభించారు. అలాగే చదళ్ల వద్ద 8.23 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఆటోనగర్‌కు మంత్రి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ సచివాలయాలు, వలంటీర్ల ద్వారా ప్రజలకు అన్ని రకాల సేవలు అందిస్తున్నా మన్నారు. ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, బోయ కొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూష ణం, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము పాల్గొన్నారు.

350 మందికి ఆటోనగర్‌లో స్థలాలు..

పట్టణ సమీపంలోని చదళ్ల వద్ద 8.23 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఆటోనగర్‌లో 350 కుటుంబాలకు స్థలాలు కేటాయిస్తున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి తెలిపారు. ఆటో కార్మికులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆటోనగర్‌ను వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆటోనగర్ అభివృద్ధి కోసం అన్ని రకాలుగా సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఆటోనగర్ సంఘ నేతలు దుర్గారాజారెడ్డి, మస్తాన్ పాల్గొన్నారు.

18 మంది ఆదివాసీలకు ఇళ్ల పట్టాలు..

మాధవరం సమీపంలోని కుయ్యవంక అటవీప్రాం తంలో ఉన్న 18 కుటుంబాల ఆదివాసీలకు ఇళ్ల పట్టాలను మంత్రి పెద్దిరెడ్డి, డీఎఫ్‌ఓ చైతన్యకుమార్ రెడ్డి, ఎంపీ రెడ్డెప్ప పంపిణీ చేశారు.





మేలుందొడ్డిలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, చదళ్ల వద్ద ఆటోనగర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

లోక్‌అదాలత్ సద్వినియోగం చేసుకోండి





జడ్జి శ్రీనివాసరావు, మాట్లాడుతున్న న్యాయమూర్తి వాసుదేవరావు, పక్కన న్యాయమూర్తి కార్తీక్

పలమనేరు: ఈనెల 16న శనివారం పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించే జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివా సరావు సూచించారు. స్థానిక కోర్టులో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాధారణంగా నిర్వహించే లోక్‌అదాలత్ పట్టణ సమీపంలోని జూనియర్ సివిల్ కోర్టులో జరిగేవని ఈ దఫా పట్ట ణంలోని జవిళి వీధిలోని సీనియర్ సివిల్ కోర్టులో నిర్వహిస్తున్నామని దీన్ని కక్షిదారులు గమనించాల న్నారు. రాజీనే రాజమార్గమని, కేసులను రాజీ చేసుకుని మనశ్శాంతిగా జీవించాలని సూచించారు.

జాతీయ లోక్‌అదాలత్ రేపు

పుంగనూరు: పట్టణంలోని కోర్టు ఆవరణలో ఈనెల 16న జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్‌జడ్జి వాసుదేవరావు తెలిపారు. గురు వారం ఆయన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కార్తీ క్‌తో కలిసి న్యాయవాదులతో సమావేశం నిర్వహిం చారు. వాసుదేవరావు మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీకి సరిపడా కేసులను పరిష్కరిస్తా మన్నారు. న్యాయవాదులు, అధికా రులు, పోలీ సులు అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించేందుకు కృషిచేయాలన్నారు. న్యాయవాదుల సంఘ అధ్య క్షుడు గల్లా శివశంకర్‌నాయుడు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దుర్గ, నేతలు

శాంతిపురం: ఎలాంటి వివక్షకు తావు లేకుండా ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని కుప్పం ప్రజలు గెలిపించాలని ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ కోరారు. గురువారం కదిరి ముత్తనపల్లి, నల్లరాళ్లపల్లిలలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లలో ఇంటింటికీ సం క్షేమ ఫలాలు అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు మద్దతుగా నిలవాల్సిన సమయం వచ్చిం దని చెప్పారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కుప్పంలో నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేసే వారికే ఓటు వేయాలని కోరారు. గత ప్రభుత్వంలో, గడి చిన ఐదేళ్లలో పథకాల వారీగా కుప్పం ప్రజలకు అందిన లబ్ధిని వివరిస్తూ ఆమె కరపత్రాలను పం పిణీ చేశారు. కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమ్మ, పీఏసీఎస్ చైర్మన్ మునిరత్నంగౌడ్, సర్పం చ్ మంజునాథ్, ఎంపీటీసీ సభ్యుడు దేవేంద్రప్ప, నేతలు శ్రీరాములు, రామచంద్ర, జయరామిరెడ్డి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

బోయకొండలో ఐసీఐసీఐ బ్యాంకు ప్రారంభం



నగదు డిపాజిట్ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ రెడ్డెప్ప

- ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

చౌడేపల్లి: బోయకొండ గంగాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐసీఐసీఐ బ్యాంకు శాఖను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్తూరు ఎంపీ ఎన్. రెడ్డెప్ప కలిసి గురువారం ప్రారంభించారు. గం గమ్మ సన్నిధిలో తొలిసారిగా బ్యాంకు బ్రాంచ్ ఏర్పాటుచేయడం అభినందనీయమని కొనియా డారు. భక్తుల సౌకర్యార్థం ఏటీఎం సేవలను అం దించడం సంతోషకరమని తెలిపారు. పరిసర ప్రాం తాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఆలయానికి చెందిన తొలి ఖాతాను తెరచి మంత్రి పెద్దిరెడ్డి, చైర్మన్, ఓఈ చం ద్రమౌళితో కలిసి డిపాజిట్ చేశారు. బోయకొండ కమిటీ చైర్మన్ నాగరాజారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి, మండల పార్టీ కన్వీనర్ అంజిబాబు, పాలక మండలి సభ్యులు రాజేష్, పవన్, హైమావతి, పూర్ణిమ పాల్గొన్నారు.

పదవ తరగతి వీడ్కోలు సమావేశం



మాట్లాడుతున్న ఎర్రయ్య

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమా వేశం గురువారం నిర్వహించారు. రిటైర్డ్ విద్యుత్ శాఖ అధికారి ఎర్రయ్య, ఎంఈఓలు సిద్దరామయ్య, తాతయ్య, హెచ్ఎం శ్రీవాణి, స్కూల్ కమిటీ చైర్మన్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

బాలికల ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం



వేడుకల్లో విద్యార్థినులు

బైరెడ్డిపల్లి: స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థినులు ఓం ఆకారంలో రంగవల్లులు తీర్చిదిద్ది కొవ్వొత్తులు వెలిగించారు. ఎంఈఓ సాయిలీల మాట్లాడుతూ విద్యార్థులు తల్లితండ్రుల కలను సాకారం చేయాలని, ఉన్నత స్థాయికి ఎద గాలని ఆకాంక్షించారు. పదవ తరగతిలో మంచి ఫలితాలు తీసుకురావడానికి విద్యార్థులు కృషిచే యాలన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలి



శెట్టిపల్లె పాఠశాలలో మాట్లాడుతున్న దుర్గ

గుడుపల్లె: పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలని ఎమ్మె ల్సీ భరత్ సతీమణి దుర్గ పేర్కొన్నారు. గురువారం మండలంలోని శెట్టిపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సరస్వతి పూజలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా బెగ్గిలిపల్లె, శెట్టిపల్లె, యామగాని పల్లె, ఏపీ మోడల్ స్కూల్, పొగురుపల్లె, కొడత నపల్లె, గుడుపల్లె, చిన్నగొల్లపల్లె, సంగనపల్లె, తలి అగ్రహారం, సోడిగానిపల్లె, గుత్తర్లపల్లె గ్రామాల్లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థు లకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను అందజేశారు.

పాతపేటలో తాగునీటికి కటకట



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

బైరెడ్డిపల్లె: మండలంలోని పాతపేటలో తాగునీటి సమస్య ఏర్పడడంతో మహిళలు గురువారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. మహిళలు మాట్లా డుతూ గ్రామంలో వేసిన బోర్లలో నీరు పుష్కలంగా ఉన్నా వాటర్ మన్ సక్రమంగా నీరు సరఫరా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవిలో సమీప పొలాల రైతులు కూడా నీరు వదలడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

చదువుతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



విద్యార్థులకు షీల్డ్‌లు అందజేస్తున్న ప్రిన్సిపల్

రొంపిచెర్ల: విద్యార్థులు చదువుతో ఉన్నత శిఖరా లకు చేరుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సరళ అన్నారు. ఆమె గురువారం ఆదర్శ పాఠశా లలో జరిగిన సరస్వతి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చదువులో రాణించిన విద్యార్థులకు షీల్డ్‌లు ప్రదానం చేశారు. అనంతరం దాత మునిరాజ శర్మ 45 మంది పది పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, జామెంట్రీ బాక్స్‌లను అందజేశారు. తహసీల్దార్ మొహిద్దీన్, ఎంఈఓలు ఇందిర, శ్రీనివాసులు, పాఠశాల కమిటీ చైర్మన్ మీనాక్షి, కాంట్రాక్టర్ బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు.

ఘర్షణలో ఇద్దరికి గాయాలు

బంగారుపాళెం: మండలంలోని బోడబండ్ల గ్రామం లో గురువారం ఆస్తి విషయమై జరిగిన దాడిలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడినట్లు ఎస్ఐ మల్లికార్జున్ తెలిపారు. గ్రామానికి చెందిన ముని రత్నం ఆయన కుమారుడు వాసుకు అదే గ్రామానికి చెందిన మురళి, పట్టాభికి మధ్య ఆస్తి తగాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో వాసు సర్వేవారిని పిలి పించి కొలతలు వేయించారు. సర్వేలో గతంలో పొలం ఎలా ఉందో అదే విధంగా ఉందని నిర్ధారిం చారు. అయితే దీనికి అంగీకరించని వాసు వెంటతె చ్చుకొన్న కత్తితో మురళి, పట్టాభిపై దాడిచేయడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకు న్నారు. గాయపడిన వ్యక్తులను బంగారుపాళెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వాసు, అతని తం డ్రి మునిరత్నంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శిపై దాడి

పెద్దపంజాణి: పంచాయతీ కార్యదర్శిపై తండ్రి, కొడుకు దాడి చేసిన ఘటన బుధవారం సాయం త్రం చోటు చేసుకుంది. పెద్దపంజాణి ఏఎస్ఐ చం ద్రబాబు కథనం... మండలంలోని కోగిలేరు పం చాయతీ కార్యదర్శి మహేశ్వర్ విధి నిర్వహణలో భాగంగా ఆయన పంచాయతీలోని బసవరాజుకం డ్రిగకు వెళ్లారు. అక్కడ పారిశుద్ధ్యం పనులు చేయి స్తూండగా గ్రామానికి చెందిన జగదీశ్వర్ అతని కుమారుడు చందు అడ్డుకున్నారు. ప్రశ్నించినం దుకు అతనిపై దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

దాడి ఘటనపై ఖండన

పెద్దపంజాణి ఎంపీడీఓ కార్యాలయంలో గురు వారం సమావేశమైన సచివాలయ ఉద్యోగులు పం చాయతీ కార్యదర్శిపై దాడిని ఖండించారు. తమ విధులను సజావుగా నిర్వర్తించేందుకు ప్రజాప్రతిని ధులు, అధికారులు, ప్రజలు, పోలీసులు సహకరిం చాలని కోరారు.

ఆ పార్టీలకు ఓట్లు వేస్తే మనుగడ కోల్పోతాం



మాట్లాడుతున్న అంజుమన్ కమిటీ అధ్యక్షుడు సలీం, పక్కన మంత్రి పెద్దిరెడ్డి

- అంజుమన్ కమిటీ అధ్యక్షుడు సలీం

పుంగనూరు: బీజేపీ, తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థికి ఓట్లు వేస్తే ముస్లింలకు మనుగడ ఉండదని, మతతత్వ పార్టీలకు గుణపాఠం చెప్పాలని అంజు మన్ కమిటీ అధ్యక్షుడు ఎంఎస్ సలీం పిలుపుని చ్చారు. రూ.25 లక్షలతో నిర్మించిన అంజుమన్ షాదీమహల్‌ను గురువారం మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ రెడ్డెప్ప, చైర్మన్ అలీ మ్‌బాషాతో కలసి మంత్రి ప్రారంభించారు. సలీం మాట్లాడుతూ మైనార్టీలకు విఘాతం కలిగించే సీఏ ఏను వ్యతిరేకించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీనని స్పష్టం చేశారు. జగనన్న పాలనలో మనశ్శాంతిగా ముస్లింలు, క్రిస్టియన్లు, హిందూవులు కలిసి మెలసి జీవిస్తున్నారని, ఉమ్మడి పార్టీల పరిపా లన వస్తే విద్వేషాలను రెచ్చగొట్టే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ముస్లింల ఓట్లు రెండు ఫ్యాన్ గుర్తుకు వేయాలని, మతతత్వ పార్టీలకు, వారితో పొత్తు పెట్టుకున్న పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. సమా వేశంలో ముస్లిం పెద్దలు ఖాదర్, జాఫర్, ఇబ్రహీం, అమ్ము, కిజర్‌ఖాన్, గిద్దు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన కూటమికి శాపమే



తెనాలిలో గీతాంజలి కుటుంబీకులను ఓదారుస్తున్న పవిత్ర

- గీతాంజలి ఆత్మఘోష తగలక తప్పదు
- ఏపీ విశ్వ బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ పవిత్ర

పలమనేరు: టీడీపీ, జనసేన సోషల్ మీడియా ముష్కరుల వేధింపులకు బలైన గీతాంజలి ఆత్మ ఘోష టీడీపీ, జనసేన కూటమికి వచ్చే ఎన్నికల్లో శాపంలా తగులుతుందని పలమనేరు ఏపీ విశ్వ బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ పవిత్ర అన్నారు. రెండ్రోజుల క్రితం తాను తెనాలికి వెళ్లి గీతాంజలి భౌతికకాయానికి నివాళులు అర్పిం చి, మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడినట్లు గురువారం పలమనేరులో మీడియాకు తెలిపారు. సంతోషంగా సొంత ఇల్లు దక్కిందనే ఆనందాన్ని పంచుకోవడాన్ని చూసి జీర్ణించుకోలేని టీడీపీ సోషల్ మీడియా మూకలు దారుణంగా ట్రోల్ చేయడంతో తట్టుకోలేక ఆమె బలవన్మరణం చెం దడం తననెంతో కలచి వేసిందన్నారు. నిందితులను ప్రభుత్వం ఉపేక్షించే పరిస్థితే లేదని చెప్పారు.

ఆధ్యాత్మికత పెంపునకు సైకిల్‌యాత్ర



చిత్తూరు కలెక్టరేట్: యువతలో సామాజిక, ఆధ్యాత్మికత పెంపునకు నెల్లూరు జిల్లా కావలికి చెం దిన యువకుడు చింతల పూడి నితిన్ సైకిల్ యాత్రను ప్రారంభిం చారు. కొద్ది రోజుల క్రితం కావలిలో ప్రారంభమైన ఆ యువకుడి సైకిల్‌యాత్ర గురువారం చిత్తూరు జిల్లా కేంద్రానికి చేరుకుంది. నితిన్ మాట్లాడుతూ, తాను ఇటీవలే యోగివేమన యూనివర్సిటీలో ఇంజి నీరింగ్ పూర్తి చేశానన్నారు. తల్లి సూపర్ మార్కెట్‌లో పనిచేస్తుందని చెప్పారు. వారి ప్రోత్సాహంతో సైకిల్ యాత్ర చేస్తున్నట్లు వివరించారు. శ్రీకాకుళం వద్ద యాత్రను ముగించనున్నట్లు వెల్లడించారు.

పంటలపై ఏనుగుల దాడి



పెనుగొలకల వద్ద ఏనుగులు తొక్కిన వరి పంట

పెద్దపంజాణి: మండలంలో పంటలపై ఏనుగుల దాడులు నిత్యకృత్యమయ్యాయి. బుధవారం రాత్రి కీలపట్ల అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఏనుగులు పెనుగొలకల గ్రామానికి చెందిన రైతుల పంటలకు నష్టం కలిగించాయి. గురువారం ఉదయం పొలాల వద్దకు వెళ్లిన రైతులు వరి, టమాట, మామిడి పం టలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. బాధిత రైతులు ఆర్.ఈశ్వరమ్మ, బాబు మాట్లాడుతూ, ఏనుగుల మూలాన రూ.50వేల పంట నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పంటలపై ఏనుగులు రాకుండా అటవీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎంహెచ్‌బీ సభ్యురాలిగా తనూజ



పలమనేరు: జిల్లా మానసిక ఆరోగ్యబోర్డు(డిస్ట్రిక్ మెంటల్ హెల్త్ బోర్డు) సభ్యురాలిగా పలమనేరు రిమ్మర్స్ బుద్ధిమాంద్యం పిల్లల పాఠశాలలో స్పెషల్ ఎడ్యుకేటర్‌గా పనిచేస్తున్న తనూజను నియమిస్తూ తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్ నుంచి గురువారం ఆమెకు ఉత్తర్వులు అందాయి. జిల్లాలో మానసిక ఆరోగ్య సమస్యల నివారణకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



ఆవులకుప్పంలో పరిశీలిస్తున్న ఆర్డీఓ

రామకుప్పం: మండలంలోని పోలింగ్‌కేంద్రా లను కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ శ్రీధర్ గురువారం పరిశీలించారు. ఆవుల కుప్పం పోలింగ్ స్టేషన్‌లో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధుల్లో బీఎల్‌ఓలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, ఫర్నీచర్, వెబ్ కాస్టింగ్ చేసుకునేందుకు సౌకర్యాలను ఆయన పరిశీలించారు.

సామాజిక తనిఖీపై శిక్షణ

పెద్దపంజాణి: పెద్దపంజాణి, పలమనేరు, పుం గనూరు, చౌడేపల్లి మండలాల్లో సామాజిక తని ఖీపై ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన ఎంఈఓలు, ఎంఐఎస్ కో–ఆర్డినేటర్లు, రిసోర్స్‌పర్సన్లుగా పెద్దపంజాణి మండలానికి చెందిన బాబురెడ్డి, శశికుమార్ పాల్గొన్నారు. స్టేట్ ఎస్ఎస్ఏ తరఫున శారద, చిత్తూరు ఎస్ ఎస్ఏ తరఫున సీఎంఓ ఉదయలక్ష్మి పాల్గొని, ప్రతి పాఠశాల హెచ్ఎం సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని బాధ్యతగా పూర్తిచేయాలని కోరారు. రిసోర్స్ పర్సన్ శశికుమార్ ఎస్పీఈటీ యాప్ నందు సామాజిక తనిఖీకి సంబంధిం చిన విషయాలను ఏ విధంగా అప్‌లోడ్ చేయా లనే అంశాన్ని హెచ్ఎంలకు వివరించారు.

రంగాపురంలో ఇంటింట లార్వా సర్వే



నిల్వ ఉన్న మంచినీటిని పారబోయిస్తున్న సిబ్బంది

పలమనేరు: స్థానిక రంగాపురంలో ఇంటింటికీ వెళ్లి స్థానిక వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది గురువారం లార్వా సర్వే నిర్వహిం చారు. వేసవిలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కల్పించారు. వారాని కోసారి నిల్వ ఉన్న నీటిని పడేయాలని తప్ప కుండా ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలని సూచించారు. లార్వా గుడ్లు పెట్టడంతో ఆ దోమల కారణంగా డెంగీ, మలేరియా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి జయశంకర్, సిబ్బంది అనీలా, ఆశా పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సారథులు వలంటీర్లు



మాట్లాడుతున్న ఈఓపీఆర్డీ

గుడుపల్లె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేద ప్రజలకు ఇంటి ముంగిటకే అందించే సంక్షేమ పథకాల సారథులు వలంటీర్లని ఎం పీపీ వరలక్ష్మి పేర్కొన్నారు. గురువారం స్థానిక శ్రీశక్తి భవనంలో మండలంలోని వలంటీర్లు, పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన పథకాలు దళారి వ్యవస్థ, లంచాలు లేకుండా నేరుగా నిజమైన లబ్ధిదారుల ఖాతాల్లోకి వలం టీర్లు సహకారంతో అందించిన ఘనత జగన న్నకు దక్కుతుందన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు చేరాలన్నారు. ఈఓపీఆర్డీ శంకర్ పాల్గొన్నారు.

వైఎస్సార్ టీచర్స్ సంఘం గుర్తింపుపై హర్షం



సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఏపీ వైఎస్సార్ టీచర్స్ సంఘ నేతలు

పలమనేరు: ఏపీ వైఎస్సార్ టీచర్స్ అసోసియే షన్‌కు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపుపై జీఓ నంబర్ 32ను విడుదల చేయడంపై ఆసంఘ డివిజన్ నేతలు గురువారం హర్షం వ్యక్తం చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీలు, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు సోమచంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు పుష్పావతి, కోశాధికారి కుమా ర్, డివిజన్ అధ్యక్షుడు పట్టాభి రామయ్య, కార్యదర్శి రోషన్ అలీఖాన్, సదాశివ, గిరి ధర్‌మూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

వివాహితకు వేధింపులు

- వ్యక్తిపై కేసు మోదు

రామకుప్పం: వివాహితను వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివకుమార్ తెలి పారు. రామకుప్పం మండలం మణీంద్రం గ్రామానికి చెందిన మంజునాథ్ తనని వేధి స్తున్నాడని వి.కోటకు చెందిన మహిళ రామ కుప్పం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు మంజునాథ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.